ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం ఎన్నిక

ఎదులాపురం, జనవరి 2 : ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం జిల్లా అడ్‌హక్ కమిటీని నియమించామని అ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్యామ్ సుందర్, వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం అడ్‌హక్ కమిటీ సభ్యుల పేర్లను ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా డీ సత్యనారాయణరావు, ప్రధాన కార్యదర్శిగా సంతోష్ కుమార్, కోశాధికారిగా సురేశ్, ఆఫీస్ బేరర్లుగా రాథోడ్ బాబు లాల్, సచిన్, సుభాష్, సుశీల, స్వామి, బీ శ్రీధర్, గంగాధర్‌ను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా సత్యనారాయణరావును ప్రకటించినందుకు రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

బోథ్, జనవరి 2: బోథ్‌లోని జీడిపల్లి రోడ్డు దగ్గర ఉన్న లాల్‌పిచ్‌లో ఎన్ఎస్ యూఐ ఆధ్వర్యంలో ఐపీఎల్ తరహాలో బీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ప్రారంభమైంది. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ యూత్ సభ్యులు, ఎనిమిది జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

4న నాగోబా జాతర ఏర్పాట్లపై సమావేశం

ఇంద్రవెల్లి, జనవరి 2: ఆదివాసీల ఆరాధ్యదైవం కేస్లాపూర్ నాగోబా జాతర ఫిబ్రవరి 9 నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా ఈ నెల 4న కలెక్టర్ రాహుల్ రాజ్, ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్ ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లపై ప్రభుత్వ అన్ని శాఖల అధికారులతో నాగోబా దర్బార్‌హాల్‌లో సమావేశం ఏర్పాటు చేసినట్లు దేవాదాయ శాఖ ఈవో రాజమౌళి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం ఉదయం 11గంటలకు ప్రారంభం కానున్నందున అధికారులు సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

గ్రంథాలయం ప్రారంభం

తాంసి, జనవరి 2: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని మంగళవారం సర్పంచ్ స్వప్న రత్న ప్రకాశ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీకాంత్, విద్యా కమిటీ చైర్మన్ విలాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

తాంసి(భీంపూర్), జనవరి 2: ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల వైద్యాధికారి నిఖిల్ రాజ్ సూచించారు. గుంజాల, గుబిడిపల్లి, రాజుల్కోరి గ్రామాల్లో సికిల్ సెల్ అనిమియా పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్, పర్యవేక్షకులు గంగాధర్, ఎంఎల్ హెచ్‌పీలు వివేక్, సంధ్యారాణి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న డీఆర్డీవో కిషన్

- సామాజిక తనిఖీ ప్రజా వేదికలో డీఆర్డీవో కిషన్

ఇంద్రవెల్లి, జనవరి 2: ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు కల్పిస్తున్న పనులను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీవో కిషన్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ పోటే శోభాబాయి అధ్యక్షతన మంగళవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ద్వారా 01 ఏప్రిల్ 2022 నుంచి 31 మార్చి 2023 వరకు రూ.7 కోట్ల 40 లక్షలతో కూలీలకు కల్పించిన, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించారు. మండలంలోని 28 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులతో పాటు వాటి ఖర్చుల వివరాలను డీఆర్డీలు వివరించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో కిషన్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదన్నారు. రూ.7 కోట్ల 40 లక్షలతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేశారన్నారు. ఈజీఎస్ సిబ్బంది అన్ని రకాల రికార్డులు అందించి చేసిన పనులు క్షేత్రస్థాయిలో సామాజిక తనిఖీ బృందం సభ్యులకు చూయించడంలో పూర్తి సహకారం అందించారన్నారు. ఈజీఎస్ చేసిన చిన్నతప్పులను దృష్టిలో పెట్టుకొని సంబంధిత సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసి డబ్బులు వసూలు చేయడం జరుగుతుందన్నారు. దీంతో సామాజిక తనిఖీ రాష్ట్ర పరిశీలకులు కూడ పనులు చూసి సంతోషం వ్యక్తం చేశారన్నారు. కార్యక్రమంలో అదనపు డీఆర్డీవో రాథోడ్ రవీందర్, జడ్పీటీసీ ఆర్కా పుష్పలత, ఎంపీడీవో పుష్పలత, వైస్ ఎంపీపీ పడ్వాల్ గోపాల్‌సింగ్, ఎంపీటీసీ ఆశాబాయి, సర్పంచ్‌లు గాంధారి, శారద, పార్వతిబాయి, విజయ, ఆర్కా పూలబాయి, ఎంపీవో సంతోష్‌కుమార్, ఈజీఎస్ ఏపీవో శ్రీనివాస్, టీఏలు సంతోష్, గణేశ్, మహేందర్, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో చెత్తశుద్ధి ఏదీ..?

నిరుపయోగంగా సెగ్రిగేషన్ షెడ్డు

నార్నూర్, గాదిగూడ మండలాల్లో సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి ఇక్కడ సేంద్రియ ఎరువు తయారు చేస్తారు. అయితే గ్రామాల్లో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్లు నిరుపయోగంగా మారాయి. రెండు మండలాల్లోని 48 గ్రామ పంచాయతీల్లో డంప్ యార్డులకు అనుసంధానంగా కేసీఆర్ ప్రభుత్వం రూ.కోటి 20 లక్షలతో సెగ్రిగేషన్ షెడ్లు నిర్మించింది. గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి ఇంటి నుంచి ట్రాక్టర్, ట్రాలీ ద్వారా చెత్త సేకరణ మాత్రం మారిచిపోయారు. ప్రస్తుతం గ్రామాల్లోని వీధుల్లో చెత్తాచెదారంతో పాటు జనవాసాల మధ్య, రోడ్లపై పెంట కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

- నార్నూర్, జనవరి 2

మాజీమంత్రిని కలిసిన ప్రజాప్రతినిధులు


మాజీమంత్రి జోగు రామన్నను సన్మానిస్తున్న నాయకులు

జైనథ్, జనవరి 2: జైనథ్ మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఆదిలాబాద్‌లోని నివాసంలో మాజీ మంత్రి జోగు రామన్నను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్, రైతు బంధు సమితి మండలకోఆర్డినేటర్ ఎస్ లింగారెడ్డి, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్ రెడ్డి, జైనథ్ సర్పంచ్ దేవన్న, ఏజేకే డైరెక్టర్ అడెల్లు, మాజీ ఎంపీటీసీ లస్మన్న యాదవ్, మాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ

కలెక్టర్‌కు నోట్‌పుస్తకాలు అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎన్జీవోస్ అధ్యక్షప్రధాన కార్యదర్శులు

ఎదులాపురం, జనవరి 2 : నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ హతోలకు జిల్లా అధికారులు నోట్‌పుస్తకాలు, పెన్నులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో జిల్లా అధికారులు రాథోడ్ నరేందర్, రాథోడ్ జైసింగ్, విష్ణువర్ధన్, కిరణ్ కుమార్, మిల్కా, భగత్ సునీతా కుమారి, హరిక, రాథోడ్ రమేశ్, సాంబశివరావు, నర్సయ్య, జడ్పీ సీఈవో గణపతి, మధుసూదన్, రాజలింగు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంద అశోక్, ఎడ్ల నవీన్ కుమార్, జర్నలిస్టుల జేఏసీ కన్వీనర్ నూకల దేవేందర్, కోకన్వీనర్ వెంకటేశ్ ఉన్నారు.

ఉర్దూ భవన్ అభివృద్ధి చేయాలి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 2: జిల్లా కేంద్రంలో శిథిలావస్థకు చేరుకున్న ఉర్దూ భవన్‌ను అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫయాజ్ షమా అహ్మద్ కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉర్దూ భవన్ అభివృద్ధి చేయాలని కోరుతూ జిల్లా ఉన్నతాధికారులతో పాటు స్థానిక ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశామని పేర్కొన్నారు. ఉర్దూ భవన అభివృద్ధి కోసం ఈ నెల 3 నుంచి అమర నిరాహార దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు.

4న లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

ఎదులాపురం, జనవరి 2 : అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి వేడుకలు ఈనెల 4వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ, మహిళా,శిశు, దివ్యాంగుల , వయోవృద్ధుల శాఖ అధికారి కే మిల్కా ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు కలెక్టర్ సమావేశ మందిరంలో వేడుకలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అంధ విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాలొనాలని కోరారు.

డీఎంహెచ్‌వోను కలిసిన ఉద్యోగులు

ఎదులాపురం, జనవరి 2 : ఆదిలాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాథోడ్ నరేందర్‌ను తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం హెచ్-1 నాయకులు కలిశారు. ఆదిలాబాద్‌లోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో మంగళవారం ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి కృష్ణ, ప్రధాన కార్యదర్శి అల్లాడి రఘురాం, ముఖ్యసలహాదారుడు బ్రహ్మానంద రెడ్డి, ఉపాధ్యక్షుడు రాథోడ్ రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమణాచారి, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం శ్రీకాంత్, కోశాధికారి మహేందర్, సభ్యులు ప్రమోద్ కుమార్, వెంకటరమణ, హరీశ్, రమేశ్, రమణ, విజయ్ ఉన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ఆదిలాబాద్ రూరల్, జనవరి 2: జిల్లా కేంద్రానికి చెందిన స్మైల్ సొసైటీ అధ్యక్షుడు కేమ శ్రీకాంత్ తన కుమారుడు అభిరామ్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం రాత్రి స్థానిక రైల్వే స్టేషన్ బస్టాండ్, రిమ్స్, లేప్రసి కాలనీల్లో చలికి ఇబ్బందులు పడుతున్న పేదలు, నిస్సహాయులకు దుప్పట్లు పంపిణీ చేసి ఉదారత చాటుకున్నారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సురేశ్, రామకృష్ణ, శంకర్, దయానంద్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డుకు సన్మానం

ఉద్యోగ విరమణ పొందిన మారుతి, కుటుంసభ్యులను సన్మానిస్తున్న ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

ఎదులాపురం, జనవరి 2 : పోలీస్ డిపార్టుమెంట్‌లోకి 1984వ సంవత్సరంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న జీ మారుతి మంగళవారం ఉద్యోగ విరమణ పొందారు. ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆయనను కుటుంబ సమేతంగా జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో సీసీ దుర్గం శ్రీనివాస్, హోంగార్డు ఆర్ఐ స్వామి, హోంగార్డు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ

జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సీహెచ్ వీఆర్ఆర్ వరప్రసాద్‌ను మంగళవారం ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆదిలాబాద్‌లోని కోర్టులో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇరువురు అధికారులు లోక్ అదాలత్, కోర్టు కేసుల విషయాలపై చర్చించుకున్నారు.

దారట్ల వెంకటికి ఉత్కృష్ట సేవా పతకం

ఆదిలాబాద్ రూరల్, జనవరి 2 : ఆదిలాబాద్‌కు చెందిన దారట్ల వెంకటి మరోసారి రాష్ట్ర పోలీస్ శాఖ వారు అందించే ఉత్కృష్ట సేవా పతకాన్ని అందుకున్నారు. ఆయనను పలువురు శ్రేయోభిలాషులు, పోలీస్ శాఖ అధికారులు హార్థిక శుభాకాంక్షలతో పాటు అభినందనలు తెలిపారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి రిమ్స్‌లో విధులు నిర్వహించి అందరికీ తన వంతు సహాయ సహకారాలు అందించిన దారట్ల వెంకటికి రాష్ట్ర పోలీస్ శాఖ వారు పోలీస్ సేవా పతకాన్ని అందించి అభినందించగా మరోసారి ఆయన సేవలను గుర్తించి ఉత్కృష్ట సేవా పతకాన్ని అందజేసి అభినందించారు. ఆదిలాబాద్ రూరల్ మండలం చాంద(టీ) గ్రామానికి చెందిన దారట్ల వెంకటి ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని రిక్షాకాలనీలో నివాసం ఉంటున్నాడు. నేటికి ఆదిలాబాద్ రిమ్స్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. వెంకటి విధి నిర్వహణలో అంకితభావంతో పని చేయడంతోనే ఆయనకు ఈ పథకాలు చేరుతున్నాయని కొనియాడారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి

బోథ్, జనవరి 2: గోర్ బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సద్గురు సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15న సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని బంజారా సేవ సమితి సభ్యులు మంగళవారం ఆదిలాబాద్‌లో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఇక్కడ జాదవ్ శశికుమార్, చౌహాన్ అర్జున్, జాదవ్ గణేశ్, దేవీదాస్ ఉన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

క్రీడాకారులను అభినందిస్తున్న అధికారులు

నార్నూర్, జనవరి 2 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని స్పోర్ట్స్ అధికారి పార్థసారథి సూచించారు. మంగళవారం ఉట్నూర్‌లోని కుమ్రం భీం కాంప్లెక్స్‌లో రాష్ట్రీయ ఇంటర్ సొసైటీ లీగ్ ఎంపిక క్రీడ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో నార్నూర్ మండలం జామడ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలలోని విద్యార్థినులు మౌనిక, త్రిష, దేవశాల ప్రతిభ కనబర్చారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో పీడీలు విశ్వనాథ్, హేమంత్, లక్ష్మి, రెజ్లింగ్ కోచ్ సెలక్షన్ అధికారి గోపాల్, శ్రీనివాస్, మధుసూదన్, రవి, జలపతి, రవీందర్ పాల్గొన్నారు.

క్యాలెండర్ విడుదల

క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్

ఉట్నూర్ రూరల్, జనవరి 2 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గిరిజన గురుకుల బోధనేతర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్ విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బాబూలాల్, చంద్రకాంత్, విఠల్, రాజేందర్, నరేశ్, అశోక్, గంగేశ్వర్, మహేశ్, రాజు, వెంకటేశ్ పాల్గొన్నారు

రాష్ట్ర స్థాయిలో సత్తాచాటిన విద్యార్థినులు

పతకాలు చూపిస్తున్న విద్యార్థినులు

ఇచ్చోడ, జనవరి 2 : ఖమ్మం జిల్లా సూదిమల్లలో గురుకులం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏడో రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో ఇచ్చోడ టీటీడబ్ల్యూఆర్‌జేసీ విద్యార్థినులు సత్తా చాటారు. అథ్లెటిక్స్‌లో ఏ వైష్ణవి 800 మీటర్లు, 200 మీటర్లలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారం పతకం, 100 మీటర్లలో రెండో స్థానంలో సిల్వర్ పతకం, అండర్-17 బాక్సింగ్‌లో అర్చన బంగారం పతకం, టెన్నికాయిట్‌లో పల్లవి, ఐశ్వర్య రెండోస్థానం సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రత్న కుమారి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌రావ్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ అశ్విని, లక్ష్మి, పీడీ, పీఈటీలు గంగామణి, నందిని, లత అభినందించారు.

దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

ఆదిలాబాద్ రూరల్, జనవరి 2: జిల్లా కేంద్రంలోని దుర్గానగర్‌లోని శ్రీ నవశక్తి దుర్గమాత ఆలయంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచారం ఈ ఆలయం నుంచి ప్రారంభించారు. ఎన్నికల అనంతరం అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకుడు కిషన్ మహారాజ్ ఆశీసులు తీసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

ఎదులాపురం, జనవరి 2 : పట్టణంలోని పలు చౌక్‌ల్లో ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అధికారులకు సూచించారు. మంగళవారం మార్కెట్‌లో తిరుగుతూ పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరం ఉన్న చోట డివైడర్ల వేయకుండా ట్రాఫిక్ సమస్యలు ఉన్నచోట వేశారన్నారు. అలాగే చిరువ్యాపారుల సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ శైలజ, రెవెన్యూ అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

రాములోరి అక్షింతలు ఊరేగింపు

ఉట్నూర్ రూరల్, జనవరి 2: లక్కారం గ్రామంలో మంగళవారం అయోధ్య రామలయ క్షేత్రం నుంచి వచ్చిన అక్షింతలను భక్తులు ఊరేగించారు. స్థానిక హనుమాన్ మందిరంలో అక్షింతలను భద్రపరిచారు. ప్రత్యేక పూజల అనంతరం ప్రతి ఇంటికి పంచడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోల సత్తన్న, పూజారి రమాకాంత్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ రూరల్, జనవరి 2 : జిల్లా కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో అయోధ్య రాములోరి అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ అక్షింతల పంపిణీని చేపట్టారు. కాలనీవాసులు ప్రణయ్ చారి, నవీన్, దశరథ్ పాల్గొన్నారు.

కమ్మేసిన పొగమంచు

బోథ్- కిన్వాట్ అంతర్రాష్ట్ర రహదారిపై మంగళవారం పొగమంచు కమ్మేసింది. ఉదయం 9 గంటల వరకు దట్టమైన పొగమంచు వ్యాపించింది. వాహనదారులు లైట్లు వేసుకొని ప్రయాణించే పరిస్థితి కనిపించింది. -బోథ్, జనవరి 2

దరఖాస్తులు తప్పలు లేకుండా పూరించాలి

తాంసి, జనవరి 2 : తప్పులు లేకుండా దరఖాస్తులను పూరించి కౌంటర్లలో ఇవ్వాలని ఎంపీడీవో ఆకుల భూమయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కప్పర్ల, గోట్కూరి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో దరఖాస్తులు స్వీకరించారు. బుధవారం జామిడి, పొన్నారి గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి, ఎంపీవో సుధీర్ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు సదానందం, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, సంతోష్, నాయకులు పాల్గొన్నారు.

తాంసి: కప్పర్లలో మాట్లాడుతున్న ఎంపీడీవో భూమయ్య

బోథ్: మర్లపెల్లిలో దరఖాస్తు స్వీకరిస్తున్న ఎంపీడీవో సుశీల్ రెడ్డి

సద్వినియోగం చేసుకోవాలి

ఇంద్రవెల్లి, జనవరి 2: డొంగర్‌గాం గ్రామ పంచాయతీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాథోడ్ రాంచందర్, ఉపసర్పంచ్ శేషనారాయణ, పంచాయతీ కార్యదర్శి రాథోడ్ హితేశ్, ఏఈవో మల్లేశ్, గ్రామపటేల్ పెందూర్ బాదు పాల్గొన్నారు.

ఉట్నూర్, జనవరి 2: ఉట్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఎంపీడీవో, పంచాయతీ ప్రత్యేకాధికారి తిరుమల దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాంసి(తలమడుగు), జనవరి 2: తలమడుగుతో పాటు సుంకిడి గ్రామంలో జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి, ఎంపీడీవో రమాకాంత్ దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ మహావీర్, తహసీల్దార్ రాజ్ మోహన్, ఎంఈవో నారాయణ, ఎంపీవో దిలీప్, సర్పంచ్‌లు మహేందర్, కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీ వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

బోథ్, జనవరి 2 : ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారు గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సుశీల్ రెడ్డి సూచించారు. మర్లపెల్లి ధన్నూర(బీ), కరత్వాడ గ్రామాల్లోన ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. గ్రామస్తులు దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుభాష్ చందర్, మండల పంచాయతీ అధికారి జీవన్ రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్, జనవరి 2: బజార్‌హత్నూర్, భూతాయి(బీ) దేగామ గ్రామాల్లో తహసీల్దార్ శంకర్ ఆధ్వర్యంలో సర్పంచ్‌ల సమక్షంలో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. బజార్‌హత్నూర్‌లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురికి దరఖాస్తులు లభించక వెనుదిరిగి పోయారు. కార్యక్రమంలో ఎంపీవో మహేందర్‌రెడ్డి, ఎస్ఐ నరేశ్, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, జనవరి 2: ఉట్నూర్, లక్కారం, సాకేరా(బీ), ఏందా, మారుగూడ, జైత్‌రాంతండాలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఎంపీడీవో తిరుమల పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలి

నార్నూర్, జనవరి 2 : ప్రజాపాలన సభకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని ఎంపీడీవోలు కావల రమేశ్, రామేశ్వర్ అధికారులకు సూచించారు. నార్నూర్, కొత్తపల్లి, తాడిహత్నూర్, గాదిగూడ మండలంలోని లోకారి(కే), పిప్రి, గాదిగూడ, పర్సువాడ(బీ) గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జాడి రాజాలింగం, ఎంపీవోలు సాయిప్రసాద్, రాథోడ్ గంగాధర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జైనథ్, జనవరి 2 : ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను బయట కొనవద్దని జిల్లా పంచాయతీ రాజ్ అధికారి పీ శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. దరఖాస్తులు ఫారాలను పంచాయతీ కార్యదర్శుల వద్ద అందుబాటులో ఉంచామన్నారు. బహదూర్ పూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన కౌంటర్లలో ప్రజలు దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం రాధిక, ఉప సర్పంచ్ పోతారెడ్డి, ఎంపీడీవో గజానన్ రావ్, ఐకేపీ ఏపీఎం భగవాన్, సీసీ గం